

# జగనన్నకు శిష్యుడినని గర్వంగా చెప్పుకుంటా

## - వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్ధి తాటిపర్తి

అగ్ని న్యూస్, మార్కాపురం: నమ్మిన వారిని మోసం చేయడం, నమ్ముకున్న వారిని విస్మరించడం తన నైజం కాదని ప్రతి ఒక్కరు తనకు ముఖ్యమే అంటూ రాజకీయాలలో నాకు లెక్క ఉంది తప్పని సరిగా ఎర్రగొండపాలెం నియోజకవర్గాన్ని జగనన్నకు కానుకగా అందిస్తానని వైయస్సార్ కాంగ్రెసు పార్టీ ఎమ్మెల్యే అభ్యర్ధి తాటిపర్తి చంద్రశేఖర్ అన్నారు. ఎర్రగొండపాలెం పట్టణంలోని ఆయన నివాస గృహంలో మంగళవారం ఆయన మీడియాతో మాట్లాడారు. వైపాలెం గడ్డ మరో పులివెందుల అని నిరూపించే రోజులు త్వరలోనే ఉన్నాయన్నారు. తను నియోజకవర్గ అభ్యర్ధిగా బాధ్యతలు స్వీకరించిన సమయం తక్కువ అయినా కూడా నియోజకవర్గ ప్రజలు తనపై చూపిన అభిమానాన్ని తాను ఆజన్మాంతం మరువలేను అని అన్నారు.జగనన్న శిష్యుడిగా, బాలినేని అన్న ఆదేశాలతో ఎమ్మెల్యే అభ్యర్థిగా తాను బరిలో నిలిచానని కానీ ఎర్రగొండపాలెం నియోజకవర్గంలోని ఐదు మండలాల ప్రజలు తనను ఆదరించిన తీరు ప్రశంసనీయమని, తన జీవితాంతం నియోజకవర్గ ప్రజల కుటుంబ సభ్యుడిగా మెలుగుతానని పేర్కొన్నారు. తాను బాధ్యతలు స్వీకరించిన నాటి నుండి నియోజకవర్గ సమస్యల పైనే ప్రత్యేక దృష్టి సారించినట్లు తెలిపారు. తాను బాధ్యతలు స్వీకరించే నాటికి నియోజకవర్గంలో చిన్నపాటి సమస్యలు ఉన్నాయని, కుటుంబంలో చిన్నపాటి సమస్యలు ఎలానో , ఇవి కూడా సర్వసాధారణమైన విషయంగానే తాను పరిగణించా అన్నారు. ప్రతి సమస్యను పరిష్కరించడంలో తాను సఫలీకృతం అయ్యనన్నారు. నియోజకవర్గంలో నీటి సమస్యలు అధికంగా ఉన్నాయని సమస్య ఉన్న ప్రతి ప్రాంతంలో అవసరం ఉన్నచోట ట్యాంకర్లు ఏర్పాటు చేసి దాహార్తిని తీర్చడంలో ముందడుగు వేశానని తెలిపారు.నేను క్రింది స్థాయి వ్యక్తిని అని, జగనన్న ఆదేశాల మేరకు బరిలో నిలిచానని,వెనుకబడిన పశ్చిమ ప్రాంతాల అభివృద్ధి కేవలం జగనన్న తోనే సాధ్యమని ఆయన అన్నారు. 1990 దశకంలో బాబు వెలుగొండకు శంకుస్థాపన చేశానని బహిరంగంగానే అంటున్నారని, మరి మూడు దశాబ్దాలుగా వెలిగొండ ప్రాజెక్టును ఎందుకు ఆయన పూర్తి చేయలేదని తాటిపర్తి ప్రశ్నించారు.జెండా పాతింది బాబు అయినా పూర్తి చేయడానికి సమృద్ధిగా నిధులు మంజూరు చేసి వెలిగొండ ప్రాజెక్టు పూర్తి చేయడానికి చర్యలు చేపట్టిన ఏకైక నాయకులు దివంగత ముఖ్యమంత్రి వైయస్సార్, ప్రస్తుత ముఖ్యమంత్రి జగన్ అన్న మాత్రమే అని అన్నారు.రాష్ట్రప్రజల సమస్యలపై ప్రతిస్పందించే ఏకైక నాయకుడు జగనన్న మాత్రమే అన్నారు. నియోజకవర్గంలో 1,60,000 మంది ఓటర్లు ఉంటే లక్ష 86 వేల మందికి రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిన సంక్షేమ ఫలాలు దరి చేరాయి అంటే అది వైఎస్ఆర్సిపి ప్రభుత్వం గొప్పతనం కాదా అని నియోజకవర్గ ప్రజలే ఆలోచించాలని కోరారు.ఒకటి మాత్రం వాస్తవమని తాను జగనన్న శిష్యుడిగా బాధ్యతలు స్వీకరించానని నియోజకవర్గంలో ఉన్న ప్రతి సమస్య పరిష్కారానికి తాను చర్యలు చేపడతానని హామీ ఇచ్చారు.గతంలో 43 కోట్ల బకాయిలు పరిష్కరించడంలో విజయం సాధించిన విషయం గుర్తించాలి అని అన్నారు. జగనన్న మరో మారు అధికార పీఠం చేపట్టడం ఖాయమని తాటిపర్తి తెలియజేశారు.


RK అగ్ని న్యూస్
The Power Of Truth
9441533080 - 8309890844

ఏప్రియల్ : 03 బుధవారం సంపుటి : 29 సంచిక : 69


# టీడీపీ లోకి కొనసాగుతున్న చేరికలు



అగ్ని న్యూస్,మార్కాపురం: మాజీ శాసనసభ్యులు కందుల నారాయణరెడ్డి సమక్షంలో పట్టణంలోని 29 వ వార్డు నుండి రాచకొండ వెంకటేశ్వర్లు సతీమణి మార్కండేయ స్వామి దేవాలయం ధర్మకర్త రాచకొండ రాములక్క, రాచకొండ వెంకట దుర్గాప్రసాద్, రాచకొండ కాశీరాం, రాచకొండ శివయ్య, రాచకొండ శ్రీనివాసులు, నూతలపాటి రవి, తుంబేటి పుల్లయ్య, కుందేటి చిన్నపుల్లయ్య, కమలపూడి రంగయ్య తదితరులు మంగళవారం తెలుగుదేశం పార్టీలో చేరారు. పట్టణంలోని 29,30, 31 వార్డుల నుండి దుర్గా యూత్ ఆధ్వర్యంలో తొలిసారి ఓటు వేయబోయే దగ్గుల శ్రీను రెడ్డి, విన్ను రాజు, జగదీష్,అజయ్, రాహుల్, శ్రీధర్, చందు, హేమంత్ సాయి, రసూల్, శ్రీనివాసరెడ్డి, నాని ,కిరణ్ కుమార్, చైతన్య ,రవి, సుధీర్ ,అశోక్, మునీర్, సాయి దుర్గ , కౌశిక్, హర్షవర్ధన్ తదితర యువకులు తెలుగుదేశం పార్టీలో చేరారు. 19వ వార్డు నుండి దొడ్డవారి ఆధ్వర్యంలో 2..లో

# రాజకీయాలకే ఆదర్శం జగనన్న పాలన





## - రాష్ట్ర ప్రజలు మళ్లీ సీఎంగా జగనన్ననే కోరుకుంటున్నారు

## - ఎమ్మెల్యే అభ్యర్థి అన్నా తనయుడు కృష్ణచైతన్య

అగ్ని న్యూస్, మార్కాపురం: ఎవ్వరికీ సాధ్యం కానన్ని సంక్షేమ పథకాలను ప్రజలకు అందించి, రాష్ట్ర ప్రజల గుండెల్లో స్థిరమైన స్థానాన్ని సంపాదించుకున్న సీఎం వైఎస్.జగన్మోహన్ రెడ్డి ప్రపంచ రాజకీయాలకే ఆదర్శమని మార్కాపురం నియోజకవర్గ వైఎస్సార్సీపీ అభ్యర్థి, ఎమ్మెల్యే అన్నా రాంబాబు తనయుడు అన్నా కృష్ణచైతన్య అన్నారు. మంగళవారం ఉదయం మార్కాపురం పట్టణంలోని 8వ వార్డు పరిధిలోని గొర్లగడ్డ బజారు, దొడ్డ బజారు, అలుగు బజారు, సాయంత్రం 19 వ వార్డు 2..లో

## టీడీపీ లోకి కొనసాగుతున్న చేరికలు

మొదటి పేజీ తరువాయి

యల్లకర చిన్న వెంకటరంగయ్యయల్లకర పెద వెంకటరంగయ్య, కేశవపట్నం రామ కృష్ణ, ఆదిమూలపు జార్జ్, తిప్పన బోయిన బ్రహ్మయ్య,గద్దనబోయిన మల్లికార్జున, దారి రామకోటి, బొమ్మిరెడ్డి మహేశ్వరరెడ్డి, మట్టం అశోక్, జనార్ధన్, మాటూరు సురేష్, మాటూరు సుధాకర్, అలిశెట్టి విజయభాస్కర్, బి. బెంజిమన్, బి. సరస్వతి వంశీ, పోకల ప్రభు, చిరుకూరి రాంబాబు, సురేంద్రబాబు, మురికిపూడి విజయ్, గుడిపాటి వంశీ, చెల్లె చిన యోహాను, చూటిచెల్ల గోపి, నల్లూరి రాజా, తిరుమల కొండ ప్రేమ్ కుమార్, వినుకొండ గురయ్యా, లక్ష్మీ సుబ్రహ్మణ్యం, లక్కే శ్రీను, లక్కే వెంకటేశ్వర్లు, దూదేకుల కాశి, తిన్నలూరు సాయి కృష్ణ తదితర 50 కుటుంబాలు మొత్తంగా పట్టణంలో 100 కుటుంబాలు తెలుగుదేశం పార్టీలో చేరారు. ఈ కార్య క్రమంలో నియోజకవర్గ పోల్ మేనేజ్మెంట్ క్లస్టర్ ఇంచార్జి కందుల రామిరెడ్డి, రాష్ట్ర వాణిజ్యవిభాగం ప్రధాన కార్యదర్శి వక్కలగడ్డ మల్లికార్జున, జిల్లా ప్రధాన కార్యదర్శి తాళ్ళపల్లి సత్యనారాయణపట్టణ అధ్యక్షుడు మౌలాలి, ఇబ్రహీం,పట్టణ తెలుగుదేశం నాయకులు పాల్గొన్నారు.

## రాజకీయాలకే ఆదర్శం జగనన్న పాలన

మొదటి పేజీ తరువాయి

పరిధిలోని ఏబీఎం కాంపౌండ్, ఎన్ఎస్ నగర్, ఎస్ఎన్ అపార్ట్మెంట్ ప్రాంతాల్లోని ప్రతి ఇంటింటికి తిరిగి మార్కాపురం వైసీపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న తన తండ్రి అన్నా రాంబాబుని, ఎంపీ అభ్యర్థి చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి ని ఫ్యాన్ గుర్తు పై ఓటు వేసి వేయించి అత్యధిక మెజారిటీ తో గెలిపించాలని అభ్యర్థించారు. అనంతరం ఆయా వీధుల్లోని మహిళలతో మాట్లాడి సమస్యలు ఏమైనా ఉన్నాయా అని అడిగి తెలుసు కున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అన్నా తనయుడు మాట్లాడుతూ గత గత 40 ఏళ్లలో ఎవ్వరికీ సాధ్యంకాని విధంగా కేవలం ఐదేళ్ల పాలనలో జగనన్న రాష్ట్రాన్ని మరింత అభివృద్ధి చేశారన్నారు. చంద్రబాబు ఎన్ని జిమ్మిక్కులు చేసినా జనరంజక పాలన అందించిన జగనన్న వైపే ప్రజలంతా ఉన్నారని స్పష్టం చేశారు. రానున్న ఎన్నికల్లో తిరిగి జగనన్నను సీఎంగా ఎన్నుకోవడానికి రాష్ట్ర ప్రజలంతా సిద్ధంగా ఉన్నారని చెప్పారు. ముందుగా ఎమ్మెల్యే అన్నా తనయుడుని ఆయా వార్డులోని పలువురు వైసీపీ నాయకులు, కార్యకర్తలు , ప్రజలు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమం లో మార్కాపురం మున్సిపల్ చైర్మన్ చిర్లంచర్ల బాలమురళీకృష్ణ, వైస్ చైర్మన్ ఇస్మాయిల్, అంజమ్మ శ్రీనివాస్, నాయకులు బాబి, సతీష్, నాయకులు , కార్యకర్తలు పాల్గొన్నారు.

## పొదిలి లో ఇంటింటికి మన కందుల



అగ్ని న్యూస్ ,పొదిలి: పట్టణంలోని 16 వ వార్డులో ఇంటింటికి మన కందుల ఎన్నికల ప్రచారం మార్కాపురం నియోజకవర్గ తెలుగుదేశం, జనసేన, బిజెపి పార్టీల ఉమ్మడి అభ్యర్థి కందుల నారాయణ రెడ్డి కుమారుడు కందుల విగ్నేష్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగింది. ఈ సందర్భంగా వారు ప్రతి ఇంటికి వెళ్లి తెలుగుదేశం, జనసేన, బిజెపి ఉమ్మడి అసెంబ్లీ అభ్యర్థి కందుల నారాయణ రెడ్డి ని ,ఒంగోలు పార్లమెంట్ కూటమి అభ్యర్థి మాగుంట శ్రీనివాసులు రెడ్డిని గెలిపించాలని అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో పొదిలి పట్టణ తెలుగుదేశం నాయకులు ,తెలుగు మహిళలు, 16 వార్డ్ తెలుగుదేశం నాయకులు పాల్గొన్నారు.

## ఉపాధి కూలీలకు ఓటు హక్కుపై అవగాహన



అగ్ని న్యూస్, పెద్దారవీడు:మండలంలోని బీ. చేర్లో పల్లె గ్రామంలో ఉపాధి హామీ కూలీలకు ఎన్నికల వేళ ఓటు ప్రాముఖ్యం చాటుతూనే ఓటర్లు ప్రలోభాల వలలో పడకుండా సామాజికమాధ్యమాల్లో విస్తృత ప్రచారం చేస్తున్నారు. పాలకులను ప్రశ్నించే ఆయుధాన్ని అమ్ముకోవద్దంటూ అవగాహన కల్పిస్తున్నారు. తాయిలాలకు ఆశ పడితే మన భవిష్యత్తును మనమే అంధకారంలో నెట్టుకుంటున్నామని ఎలమంచి కిషోర్ అన్నారు. ఈ సందర్భంగా ఎలమంచి కిషోర్ మాట్లాడుతూ ప్రజాస్వామ్యానికి ఓటే పునాది అని, ఓటు అనే రెండు అక్షరాల పదం దేశ భవిష్యత్తును మార్చేస్తుందని అన్నారు. కుల, మత, ప్రాంత, లింగ, జాతి, భాష అనే భేదం లేకుండా దేశంలో నివసించే 18 సంవత్సరాలు నిండిన పౌరులందరికి భారత రాజ్యాంగం ఓటు హక్కును కల్పించిందని, కాబట్టి అర్హులందరు ఓటు హక్కును ఉపయోగించుకోవాలని తెలిపారు. ప్రజాస్వామ్యం పై విశ్వాసంతో, మనదేశ ప్రజాస్వామ్య సాంప్రదాయాలను,స్వేచ్ఛాయుత, నిష్పక్షపాత, ప్రశాంత ఎన్నికల ప్రభావాన్ని నిలబెడతామనీ, మతం, జాతీ, కులం, వర్గం, భాష తారతమ్యాలు లేకుండా ఎటువంటి ఒత్తిడిలకు ప్రభావితం కాకుండ ప్రతిఎన్నికలలో నిర్భయంగా ఓటు వేస్తామని ప్రజలతో ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో ఉపాధి హామీ టెక్నికల్ అసిస్టెంట్ రాణి, గ్రామ ఫీల్డ్ అసిస్టెంట్ మైపాల్ రెడ్డి, మాదుగుల వెంకటేశ్వర్ రెడ్డి స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## కందుల విజయానికి సహకరించండి

**- కందుల వసంతమ్మ పిలుపు**






అగ్ని న్యూస్, మార్కాపురం: మార్కాపురం పట్టణంలోని 4 వ వార్డులో మంగళవారం ఇంటింటికి మన కందుల ఎన్నికల ప్రచారం నిర్వహించారు మార్కాపురం. నియోజకవర్గ తెలుగుదేశం, జనసేన, బిజెపి ఉమ్మడి అభ్యర్థి కందుల నారాయణ రెడ్డి సతీమణి కందుల వసంత లక్ష్మి, కందుల రోహిత్ రెడ్డి ఆధ్వర్యంలో కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా వారు ప్రతి ఇంటికి వెళ్లి తెలుగుదేశం, జనసేన, బిజెపి ఉమ్మడి అసెంబ్లీ అభ్యర్థి కందుల నారాయణ రెడ్డిని,ఒంగోలు పార్లమెంట్ కూటమి ఉమ్మడి అభ్యర్థి మాగుంట శ్రీనివాసులు రెడ్డి ని గెలిపించాలని అభ్యర్థించారు. సూపర్ సిక్స్ పథకాల ద్వారా సామాన్య ప్రజల ఆశలు నెరవేరుతాయని విశ్వాసం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ తెలుగుదేశం నాయకులు, తెలుగు మహిళలు, నాలుగు వార్డు తెలుగుదేశం నాయకులు, మహిళలు పాల్గొన్నారు.

అగ్ని దిన పత్రికలో మీ ఇష్టమైన వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలపండి
కేవలం 499/- మాత్రమే only soft copy

# యాదవుల ఆత్మీయ సమ్మేళనం... విజయవంతం



అగ్ని న్యూస్, ఎర్రగొండపాలెం: వైష్ణవి గార్డెన్ లో జరిగిన శ్రీకృష్ణ యాదవ ఆత్మీయ సమ్మేళనం విజయవంతం అయింది.ముఖ్యఅతిథిగా ఎర్రగొండపాలెం వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి తాటిపర్తి చంద్రశేఖర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా తాటిపర్తి చంద్రశేఖర్ మాట్లాడుతూ రాష్ట్రంలో ఎన్నడు లేని విధంగా బీసీలకు ప్రత్యేక స్థానంకల్పించిన ఏకైక ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి అన్నారు. రాష్ట్రంలో బీసీలకు 48 అసెంబ్లీ స్థానాలు, ఇచ్చారని మన ఉమ్మడి ప్రకాశం జిల్లాలో నెల్లూరు, పర్చూరు రెండు నియోజకవర్గాలకు ఎమ్మెల్యేల స్థానాలు యాదవులకు ఇచ్చారని అన్నారు. తెలుగుదేశం పార్టీ మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రభుత్వంలో బీసీలకు ఇంత ఉన్నతమైన స్థానం ఎప్పుడు కల్పించలేదని అందుకు చంద్రబాబునే బీసీల ద్రోహి అని అన్నారు. అంతే కాకుండా నరసరావుపేట ఓసి స్థానాన్ని బీసీ యాదవులకే కేటాయించాలని గుర్తు చేశారు. నియోజకవర్గంలో యాదవ సామాజిక వర్గం ఓట్లు సుమారు 36వేల పైగా ఉన్నాయని వారంతా వైఎస్ఆర్సిపి విజయానికి కృషి చేస్తారని ధీమా వ్యక్తం చేశారు. రాష్ట్రంలో బీసీలకు జడ్పీటీసీలు, ఎంపీటీసీలు మొత్తం 1564 మందికి రిజర్వేషన్ కల్పించిన ఘనత ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి దే అన్నారు.21 రాష్ట్ర కార్పొరేట్ చైర్మన్లు , ఇద్దరు మేయర్ లు  చొప్పున రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి ఇచ్చారని గుర్తు చేశారు. టిడిపి, జనసేన, బిజెపి ఒక జట్టుగా కలిసి జగనన్న వైపు యుద్ధానికి వస్తున్నాయని వారు ఎన్ని కుట్రలు, కుతంత్రాలు వచ్చిన ప్రజల మనసులో వైఎస్ జగన్ అన్నకే  సుస్థిర స్థానం ఉంది అన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ ,మైనార్టీ సంక్షేమానికి కృషి చేస్తున్న వైఎస్ఆర్సిపి ప్రభుత్వాన్ని దీవించాలని కోరారు. ఎర్రగొండపాలెం నియోజకవర్గంలో బీసీలు ఎక్కువ శాతం టిడిపికే ఉన్నారని వారికి అన్ని విధాలుగా జగనన్న సంక్షేమ పథకాలు చేరాయని అన్నారు. బీసీలను రాజ్యాధికారం వైపు నడిపించిన పార్టీ ఏదైనా ఉంది అంటే అది ఒక వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అని గుర్తు చేశారు. నేను వచ్చిన రెండు నెలల కాలంలో నియోజకవర్గాన్ని ఎలా అభివృద్ధి చేశానో ప్రజలకు తెలుసని తనను ఎమ్మెల్యేగా గెలిపిస్తే నియోజకవర్గం అన్ని విధాలుగా మరింత అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారు. అంతేకాకుండా రేపు జరగబోయే సార్వత్రిక ఎన్నికల్లో ఒంగోలు పార్లమెంట్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న చెవిరెడ్డి భాస్కర్ రెడ్డిని గొప్ప దానశీలి అన్ని కొనియాడారు. ఒంగోలు పార్లమెంటు అభ్యర్థిగా చెవిరెడ్డి భాస్కర్ రెడ్డిని గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.ఆంధ్రప్రదేశ్ ఎడ్యుకేషన్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ నాగార్జున యాదవ్ మాట్లాడుతూ యాదవులందరూ వైఎస్ఆర్సిపికి అండగా ఉంటారని పేర్కొన్నారు. ఈ కురుక్షేత్ర యుద్ధంలో అర్జునుడికి రథసారథిగా శ్రీకృష్ణుడు తోడుగా ఉంటే గెలుపు నల్లేరు మీద నడక లాంటిదని గుర్తు చేశారు. అనంతరం ఇన్చార్జి చంద్రశేఖర్ ను నాగార్జున యాదవ్  గజమాలతో ఘనంగా సత్కరించి గొర్రె పిల్లను బహుమతిగా అందజేశారు.ఈ కార్యక్రమంలో  నియోజవర్గ పరిశీలకుడు వెన్న హనుమారెడ్డి, జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ రాచగొర్ల పిచ్చయ్య యాదవ్,రామారావు, మాజీ ఎంపీపీ బాల గురయ్యా యాదవ్, దోర్నాల ఎంపీపీ గుమ్మ ఎల్లేష్, వైసిపి పెద్దారవీడు మండల ఉపాధ్యక్షులు బిసి సెల్ అధ్యక్షులు తోకల ఆవులయ్య యాదవ్, పులల చెరువు యూత్ అధ్యక్షులు సుబ్బయ్య యాదవ్, మాజీ మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ ఒంటేరు నాగేశ్వరరావు, మురారి గాలెయ్యా, గంగరాజు, తిరుపతయ్య,గాలెయ్యా,సర్పంచులు , ఎంపీటీసీలు, అనుబంధ విభాగాల అధ్యక్షులు, బీసీ సోదరులు, వైసీపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు



తాటిపర్తి కి గొర్రె పిల్ల బహుకరించిన యాదవులు

# బీసీ సోదరులారా ఏకం కండి - వచ్చే ఎన్నికల్లో టీడీపీ ని ఆదరించండి



మాట్లాడుతున్న మండల పార్టీ అధ్యక్షుడు
మెట్టు శ్రీనివాసరెడ్డి



మాట్లాడుతున్న మండల
బిసి సీనియర్ నాయకులు గుమ్మ గంగరాజు

అగ్ని న్యూస్,పెద్దారవీడు

బిసి సామాజిక వర్గాలకు అండగా నిలిచిన పార్టీ టీడీపీ అని, గ్రామాలలో మీ ఇంట్లో చర్చించుకొని   వచ్చే సార్వత్రిక ఎన్నికలలో తెలుగుదేశం పార్టీకి మద్దతు ఇవ్వాలని  మండల టిడిపి నాయకులు పిలుపునిచ్చారు. పెద్దారవీడు మండలం దేవరాజు గట్టు గ్రామంలో  మండల బీసీ నాయకులంతా జయహో బీసీ   మండల సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మండలంలోని అన్ని బీసీ కులాల నాయకులు, తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాజీ జెడ్పిటిసి , బిసి సీనియర్ నాయకులు గుమ్మ గంగరాజు మాట్లాడుతూ గత తెలుగుదేశం పార్టీ  ప్రభుత్వంలో ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీలకు, చేతి వృత్తులకు అనేక సంక్షేమ పథకాలు ఎటువంటి  ఆంక్షలు లేకుండా  అర్హుడైన ప్రతి  కుటుంబానికి తెలుగుదేశం ప్రభుత్వం బీసీల  అభ్యున్నతికి వారి ఎదుగుదలకు ఎంతగానో తోడ్పడిందని అన్నారు. ఈ ప్రభుత్వ హయాంలో ఏ ఒక్క బీసీ కుటుంబానికైనా గౌరవం అనేది ఉందా, గ్రామాలలో తమవారికి అన్యాయం జరుగుతుందని ఎవరైనా మాట్లాడితే వారి పైన  కేసులు, దౌర్జన్యాలు తో బీసీలను అణచివేతకు గురిచేసిందని విమర్శించారు. ఇప్పటికైనా గ్రామాలలో ఉన్న ప్రతి బీసీ సోదరులు  మీకు గౌరవం కానీ సంక్షేమ పథకాలైన ఏ ప్రభుత్వ హయాంలో  న్యాయం జరిగిందో ఒక్కసారి ఆలోచన  చేయాలని  వైసిపి నాయకులు  మీ దగ్గరకు వచ్చి ఓట్లు వేయించుకునేటప్పుడు మీపై ఉండే ప్రేమ ఆప్యాయతలు,ఆ తర్వాత మీకు ఏదైనా అవసరం ఉండి

## బిసి సీనియర్ నాయకులు గుమ్మ గంగరాజు

వారి వద్దకు వెళ్లినప్పుడు మీ పైన ఆ వైసీపీ నాయకులు ప్రేమ ఆప్యాయతలు ఎలా ఉన్నాయో ఈ రెండిటికీ మధ్య ఎంత తేడా ఉందో ఒక్కసారి మీరందరూ గమనించాలని కోరారు. ఒక్కసారి మనం చేసిన తప్పేంటో మనకై మనమే  ఆలోచన చేసుకోవాలని, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు చేస్తున్న దౌర్జన్యాలు, దాడులు,బీసీలకు జరుగుతున్న అన్యాయం పైన నారా చంద్రబాబు నాయుడు ప్రత్యేక దృష్టి పెట్టి  బీసీల కోసం ప్రత్యేక చట్టం కూడా తీసుకువస్తున్నారని తెలిపారు. ఈ చట్టం మన బీసీలకు  చట్టసభలలో ఎంతగానో ఉపయోగపడుతుందని, మండలంలోని అన్ని బీసీ కులాల వారు  తమ అమూల్యమైన ఓటును తెలుగుదేశం పార్టీ సైకిల్ గుర్తుపై వేసి వేయించి. మన హక్కులను మనం కాపాడుకోవాలని పిలుపునిచ్చారు. జరగబోయే సార్వత్రిక ఎన్నికలలో మన బీసీల సత్తా ఏంటో  చూయించాలని ఆయన పిలుపునిచ్చారు.. ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మెట్టు శ్రీనివాసరెడ్డి, గొట్టం శ్రీనివాసరెడ్డి, దుగ్గెంపూడి కొండారెడ్డి,మాజీ ఎంపీపీ చంద్రగుంట్ల నాగేశ్వరరావు, జెడ్డా రవి, కర్రోల పాల అంకయ్య, తోకల ఎల్లయ్య, అన్ని కులాల బీసీ సోదరులు, నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# నవోదయ ఫలితాల్లో సీటు సాధించిన విద్యార్థినికి చిరు సత్కారం



అగ్ని న్యూస్, తర్లుపాడు: మండల కేంద్రం తర్లుపాడు గ్రామంలో గల మండల ప్రాథమిక పాఠశాలలో చదువుతున్న కొలగట్ల లోహిత ని పాఠశాల ప్రధానోపాధ్యాయులు అల్లూరయ్య, ఉపాధ్యాయులు కృష్ణవేణిలు శాలువాతో సత్కరించారు.నవోదయ లో సీటు సాధించినందుకు బహుమతిని అందజేశారు.విద్యార్థులు శ్రద్ధతో విద్యను అభ్యసించి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని సూచించారు.

# పెన్షన్ దారులకు ఇంటి వద్దనే పెన్షన్లు ఇచ్చేలా చర్యలు తీసుకోవాలి



అగ్ని న్యూస్,తర్లుపాడు: పెన్షన్ దారులకు ఇంటి వద్దనే పెన్షన్లు ఇచ్చేలా చర్యలు తీసుకోవాలని మండల కేంద్రమైన తర్లుపాడు గ్రామంలో గల మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో ఎంపీడీఓ చంద్రశేఖర్ కు తర్లుపాడు మండల టీడీపీ నాయకులు వినతి పత్రం అందజేశారు. వృద్దులకు, మహిళలకు, వికలాంగులకు ఇంటి వద్దకే సచివాలయం సిబ్బంది ద్వారా పెన్షన్ ఇచ్చేలా చర్యలు తీసుకోవాలని కోరారు. మండల టిడిపి నాయకులు రావి బాషపతి రెడ్డి, వాణిజ్య విభాగం కార్యదర్శి పుచ్చనూతల గోపీనాథ్ చౌదరి, తర్లుపాడు గ్రామ కమిటీ అధ్యక్షులు గౌతు కట్ల సుబ్బయ్య, తర్లుపాడు మండల యూత్ అధ్యక్షులు మేకల వెంకట్ యాదవ్,తర్లుపాడు టీడీపీ గ్రామ కమిటీ సభ్యులు ఈర్ల కాశయ్య, మాజీ కోఆప్షన్ సభ్యులు షేక్ అఫ్రోజ్,మాజీ సొసైటి అధ్యక్షులు తిప్పిరెడ్డి వెలుగొండారెడ్డి, తర్లుపాడు బూత్ కమిటీ సభ్యులు షైక్ ఖాసింవలీ,టిడిపి నాయకులు వెన్న వెంకట రెడ్డి,ఈర్ల శ్రీనివాసులు,వెన్న రాజారాంరెడ్డి, కోలగట్ల గంగాధర్ రెడ్డి,పాల్గొన్నారు

# గడప గడపకు సంక్షేమ పథకాలకు శ్రీకారం చుట్టిన ఘనత జగనన్నదే

- 17 వ వార్డులో ప్రచార కార్యక్రమం ప్రారంభించిన కుందురు నాగార్జున రెడ్డి సతీమణి కల్పనా రెడ్డి సోదరి పద్మావతి
- కల్పనా రెడ్డికి ఘనంగా స్వాగతం పలికిన 17 వ వార్డు కౌన్సిలర్ లక్ష్మీదేవి





అగ్ని న్యూస్, గిద్దలూరు: రాష్ట్రం లో సంక్షేమ పథకాలకు శ్రీకారం చుట్టి ప్రతి గడప - గడప కు ప్రభుత్వ పథకాలు అందించిన ఘనత ముఖ్య మంత్రి జగనన్నదే అని గిద్దలూరు వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి కుందూరు నాగార్జున రెడ్డి సతీమణి కల్పనారెడ్డి అన్నారు.మంగళవారం గిద్దలూరు పట్టణంలోని 17 వార్డు లో ప్రచార కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కల్పనా రెడ్డి మాట్లాడుతూ గిద్దలూరు నియోజకవర్గ అభివృద్ధికి గిద్దలూరు వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి కుందూరు నాగార్జున రెడ్డి కట్టుబడి ఉన్నారని, ఆదరించి ఆశీర్వదిస్తే ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి సహకారంతో గిద్దలూరు నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తారన్నారు.ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజారిటీ తో గెలిపించాలని కోరారు. 2019 అసెంబ్లీ ఎన్నికల్లో పులివెందుల తర్వాత అత్యధిక మెజారిటీ ని గిద్దలూరు నియోజకవర్గ ప్రజలు ఇచ్చారని, మళ్ళీ 2024 లో అదే రీతిలో గిద్దలూరు ప్రజలు ఆదరించాలని కోరారు.ప్రజా సేవే లక్ష్యంగా రాజకీయాల్లో 50 సంవత్సరాలుగా కొనసాగుతున్నామని, ఆ అనుభవంతో గిద్దలూరు పట్టణాభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించినట్లు చెప్పారు.జగనన్న పాలనలో ప్రతి కుటుంబానికి ఏదో ఒక రూపంలో లబ్ది చేకూరిందన్నారు.ఈ కార్యక్రమంలో పలువురు వైసీపీ ముఖ్య నేతలు, ప్రజాప్రతినిధులు, వార్డు కౌన్సిలర్స్ కోఆప్షన్ సభ్యులు, సచివాలయ కన్వీనర్లు, గృహసారధులు, సోషల్ మీడియా సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# సచివాలయ సిబ్బంది ద్వారా ఇంటి వద్దనే పెన్షన్లు పంపిణీ చేయాలి

- గిద్దలూరు నగర పంచాయతీ కమిషనర్ కు వినతి పత్రం అందజేసిన ముత్తుముల సతీమణి పుష్పలీల



అగ్ని న్యూస్, గిద్దలూరు: నగర పంచాయతీ పరిధిలోని వృద్ధులు, వికలాంగులు, వితంతువులకు ప్రతినెల అందచేస్తున్న సామాజిక పెన్షన్లను, సచివాలయ సిబ్బంది ద్వారా అందచేయాలని గిద్దలూరు నగర పంచాయతీ కమిషనర్ కు టిడిపి ఇన్చార్జ్ ముత్తుముల అశోక్ రెడ్డి సతీమణి పుష్పలీల వినతి పత్రం అందజేశారు. ఎన్నికల కోడ్ అమల్లో ఉన్న నేపథ్యంలో నేరుగా నగదు పంపిణీ చేసే కార్యక్రమాల నుండి వాలంటీర్ వ్యవస్థను తప్పిస్తూ ఎన్నికల కమిషన్ ఆదేశాలు జారీ చేసింది. వారికి ప్రభుత్వం అందించిన సెల్ ఫోన్లు, సిమ్ కార్డులు తక్షణమే స్వాధీనం చేసుకోవాలని ఆదేశించిన నేపథ్యంలో, ప్రత్యామ్నాయంగా సచివాలయ సిబ్బంది వారి వార్డు పరిధిలోని పింఛన్ దారులకు ఇంటి వద్దకే వెళ్లి నగదు పంపిణీ చేయవలెనని,ఎండ తీవ్రత ఎక్కువగా ఉన్న దృష్ట్యా వృద్ధులను ఇబ్బందులకు గురి చేయకుండా వారికీ సకాలంలో పెన్షన్ నగదును అందచేయాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో పట్టణ టీడీపీ అధ్యక్షులు సయ్యద్ శానేశా వలి, మాజీ జడ్పీటీసీ సభ్యురాలు పిడతల సరస్వతి, పట్టణ కౌన్సిలర్లు బిల్లా రమేష్, గడ్డం భాస్కర్ రెడ్డి, పాలుగుళ్ల చిన్న శ్రీనివాసరెడ్డి, కాపు నాయకులు దుత్తా బాల ఈశ్వరయ్య, బోయిలపల్లి కిషోర్, మండ్ల శ్రీను, ధనలక్ష్మి, బొంతా లక్ష్మీదేవి, సుశీలమ్మ, తదితరులు పాల్గొన్నారు.

ప్రపంచం ఇప్పుడు మీ చేతిలో :

అగ్ని దిన పత్రికలో మీ ఇష్టమైన వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలపండి

కేవలం 499/- మాత్రమే only soft copy

# ఇంటి వద్దే పెన్షన్లు అందించేలా చూడాలి - దామచర్ల



అగ్ని న్యూస్, ఒంగోలు: పెన్షన్ లబ్ది లబ్ధిదారులకు ఇంటి వద్ద పెన్షన్లు అందించే చర్యలు తీసుకోవాలని మంగళవారం ఉదయం ఒంగోలు నగరంలోని ప్రకాశం భవన్ నందు టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఒంగోలు మాజీ శాసనసభ్యులు దామచర్ల జనార్దన్ రావు, పార్లమెంట్ అధ్యక్షులు నూకసాని బాలాజీ ,జనసేన జిల్లా అధ్యక్షులు షేక్ రియాజ్ , బీజేపీ నాయకులు యోగయ్య యాదవ్ జిల్లా కలెక్టర్ ని కలిసి విన్నవించారు.వాలంటీర్ల కు బదులుగా ప్రత్యామ్నయ ఏర్పాట్లు చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమం లో టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు పాల్గొన్నారు.

# పెన్షన్ దారులకు ఇబ్బంది లేకుండా చూడాలి



అగ్ని న్యూస్,కంభం: పెన్షన్ దారులకు ఇబ్బంది లేకుండా చూడాలని మండల తహసిల్దార్ కు కంభం భారతీయ జనతా పార్టీ నాయకులు విన్నవించారు. ఎండ తాపం దృష్టిలో ఉంచుకొని వృద్ధులు వికలాంగుల ఇబ్బందులు పడకుండా  నెలవారి వృద్ధాప్య పింఛన్లు పంపిణీ కార్యక్రమము సకాలంలో అందజేయాలని కోరారు.సర్వర్ల మొరాయింపు ఉంటే రికార్డు మ్యానువల్ రూపంలోనైనా నగదు అందచేయాలని కోరుతూ మంగళవారం మండల తహసీల్దార్ కి భారతీయ జనతా పార్టీ నాయకులు పల్లెం శ్రీనివాసులు, వేముల శ్రీనివాస్ కుమార్, బాదం ప్రవీణ్ , మండ్ల గురవయ్య, ఓబిసి అధ్యక్షులు షాపూర్, శివ నాగేంద్ర, కనుమర్లపూడి బాల సుబ్బయ్య ,పులిపాటి మహేష్ లు వినతి పత్రం అందజేశారు.

# లైసెన్స్ లేకుండా అమ్మకాలు నిర్వహిస్తే కఠిన చర్యలు



అగ్ని న్యూస్, మార్కాపురం: లైసెన్స్ లేకుండా నియమ నిబంధనలకు విరుద్ధంగా అమ్మకాలు నిర్వహిస్తే కఠిన చర్యలు ఉంటాయని జిల్లా ఫుడ్ సేఫ్టీ ఆఫీసర్ బి.నరసింహ, మార్కాపురం లీగల్ మెట్రాలజి తూనికలు కొలతల అధికారి రియాజ్, జిల్లా వినియోగదారుల సంఘ అధ్యక్షులు ఓరుగంటి మల్లిక్ లు తెలిపారు.మార్కాపురం ప్రాంతంలోని స్వీట్ షాప్, ఐస్ తయారు విక్రయించే వారిపై పలు ఆరోపణలపై జిల్లా జాయింట్ కలెక్టర్ ఆదేశాల మేరకు మంగళ వారం వారు సంయుక్తంగా జరిపిన దాడులలో మార్కాపురం నాగులవరం రోడ్డులోని ఐస్క్రీమ్ షాపు,నిల్వాందే అమ్మమిల్క్ డైరీ ప్రాడక్ట్స్ లో ఉన్న స్టాక్ లో మ్యానుఫ్యాక్చర్ డేట్ లేనందున కేసు నమోదు చేసి శాంపిల్ తీసుకోవడం జరిగిందని తెలిపారు. అలాగే సత్యనారాయణ స్వామి గుడి వద్ద గల శివనారాయన  ఘీ స్వీట్ షాప్ లో  తనిఖీ చేయగా లైసెన్స్ లేదని గుర్తించి అక్కడ స్వీట్ షాప్ లోనే స్వీట్స్ శాంపిల్ తీసుకుని, ఓల్డ్ బస్టాండ్ లోని  శ్రీనివాస్ స్వీట్ షాప్ లో కూడా శాంపిల్ తీసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజల ఆరోగ్యానికి నష్టం వాటిల్లకుండా ఆహార పదార్థాలను తయారు చేయాలని అలా కాకుండా నియమాలను ఉల్లంఘించినట్లయితే కఠిన చర్యలకు బాధ్యులవుతారని వారు హెచ్చరించారు.

# పెన్షన్ పంపిణీలో సిబ్బంది అందరూ పాల్గొనాలి

- ఎంపీడీవో తోట చందన




అగ్ని న్యూస్,మార్కాపురం: పెన్షన్ పంపిణీలో సచివాలయ సిబ్బంది అందరూ పాల్గొనాలని మార్కాపురం యం పి డి ఓ తోట చందన తెలిపారు. మంగళవారం స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో  మండల పంచాయతీ కార్యదర్శులు, సంక్షేమ సహాయకులతో పెన్షన్ పంపిణీపై సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా  చందన మాట్లాడుతూ మార్కాపురం మండలంలో అన్నీ సచివాలయాల లో ఏప్రిల్ 3 మధ్యాహ్నం నుండి  పెన్షన్ పంపిణీ చేయబడుతుంది అని తెలిపారు. బెడ్ రెస్ట్ తీసుకుంటున్న వారు, అనారోగ్యంతో ఉన్నవారు మొదలైన వారికి పింఛను వారి ఇంటి వద్దకే పంపిణీ చేయబడుతుందని, సచివాలయ సిబ్బంది అందరూ పెన్షన్ పంపిణీలో పాల్గొనాలని సూచించారు. సచివాలయాల వద్ద తాగునీటికి,పెద్దవారికి ఇబ్బంది లేకుండా అన్నీ ఏర్పాట్లు చేయాలని,  రోజువారీ నివేదిక తప్పకుండా సమర్పించాలని ఆదేశించారు. ఏప్రిల్ 6 నాటికి పింఛను పంపిణీ పూర్తి చెయ్యాలని యం సి సి మార్గదర్శకాలను అనుసరించాలని   కార్యదర్శులు, సంక్షేమ సహాయకులను ఆదేశించారు.

ప్రపంచం ఇప్పుడు మీ చేతిలో : అగ్ని దిన పత్రికలో  మీ ఇష్టమైన వారికి జన్మదిన  శుభాకాంక్షలు తెలపండి
కేవలం 499/- మాత్రమే only soft copy

# నీటి కోసం దిగువమెట్ట గ్రామస్థుల అవస్థలు



అగ్ని న్యూస్, గిద్దలూరు: గిద్దలూరు మండలం దిగువమెట్ట గ్రామంలో ఉచితంగా నిత్యం నీరు సరఫరా అయ్యే పక్రియను ఫారెస్ట్ సిబ్బంది నిలిపివేశారు. ఒక ఫారెస్ట్ అధికారి అండా దండాలు చూసుకొని రైల్వే అధికారి ఈ నిర్వాకానికి పాల్పడ్డారని జనం ఆరోపిస్తున్నారు. నీటి ని దిగువమెట్ట గ్రామస్థులకు అందించే నాథుడే లేడా అని జనం ప్రశ్నిస్తున్నారు. బ్రిటిష్ పరిపాలన నుంచి ఉచితంగా వచ్చిన నీటిని ఆపేయడం పై గ్రామస్తులు మండిపడ్డారు. అధికారులుఇప్పటి కైన మేలుకొని ప్రజలకు నీటిని అందించాలని దిగువమెట్ట గ్రామస్థులు కోరుతున్నారు.

# యడవల్లి లో ఎరిక్షన్ బాబు ప్రచారం



అగ్ని న్యూస్, దోర్నాల:దోర్నాల మండలం యడవల్లి గ్రామం లో మంగళవారం టీడీపీ నాయకులు పర్యటించారు. సూపర్ - 6, బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమంలో పాల్గొన్న యర్రగొండపాలెం నియోజకవర్గ టిడిపి కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి గూడూరి ఎరిక్షన్ బాబు, తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఇంటింటికి తిరిగి చంద్రబాబు ప్రభుత్వంలో గిరిజనులకు చేసిన అభివృద్ధి గురించి గుర్తు చేశారు. రాబోయే ఎన్నికల్లో సైకిల్ గుర్తుకు ఓటు వేసి చంద్రబాబుని సీఎం చేయాలని కోరారు. కార్యక్రమంలో మండల టిడిపి, జనసేన, బీజేపీ నాయకులు పాల్గొన్నారు.



# సచివాలయ సిబ్బంది ద్వారా ఇంటి వద్దనే పెన్షన్లు పంపిణీ చేయాలి

**- ఎంపీడీఓకు వినతి పత్రం అందజేసిన టీడీపీ నాయకులు**



అగ్ని న్యూస్,త్రిపురాంతకం: మండలం పరిధిలోని వృద్ధులు, వికలాంగులు, వితంతువులకు ప్రతినెల అందచేయుచున్న సామాజిక పెన్షన్లను సచివాలయ సిబ్బంది ద్వారా ఇంటి వద్దకే వెళ్లి అందచేయాలని త్రిపురాంతకం మండల ఎంపీడీఓ కు త్రిపురాంతకం తెలుగుదేశం పార్టీ మండల పార్టీ అధ్యక్షులు మేకల వలరాజు యాదవ్ ,టిడిపి నాయకులు వినతి పత్రం అందజేశారు.ఎన్నికల కోడ్ అమల్లో ఉన్న నేపథ్యంలో నేరుగా నగదు పంపిణీ చేసే కార్యక్రమాల నుండి వాలంటీర్ వ్యవస్థను తప్పిస్తూ ఎన్నికల కమిషన్ ఆదేశాలు జారీ చేసింది. వారికి ప్రభుత్వం అందించిన సెల్ ఫోన్లు, సిమ్ కార్డులు తక్షణమే స్వాధీనం చేసుకోవాలని ఆదేశించిన నేపథ్యంలో, ప్రత్యామ్నాయంగా సచివాలయ సిబ్బంది వారి వార్డు పరిధిలోని పింఛన్ దారులకు ఇంటి వద్దకే వెళ్లి నగదు పంపిణీ చేయాలని, ఎండ తీవ్రత ఎక్కువగా ఉన్న దృష్ట్యా వృద్ధులను ఇబ్బందులకు గురిచేయకుండా వారికీ సకాలంలో పెన్షన్ నగదును అందచేయాలని విజ్ఞప్తి చేశారు కార్యక్రమంలో త్రిపురాంతకం మండల టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

# ఫించన్ల పంపిణీ పై దృష్టి సారించండి





అగ్ని న్యూస్, మార్కాపురం: సచివాలయం సిబ్బంది లబ్దిదారుల ఇళ్ళ వద్దకు వెళ్ళి పించన్లు అందజేసేలా చర్యలు తీసుకోవాలంటూ మార్కాపురం ఎంపీడీఓ తోట చందనకు టీడీపీ నాయకులు వివతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా గ్రామాల్లోని నీటి ఎద్దడి తదితర సమస్యలను ఆమె దృష్టికి తీసుకెళ్లిన నాయకులు, ఫించన్ల పంపిణీ చేయాలని కోరారు.కార్యక్రమంలో టీడీపీ మండల పార్టీ అధ్యక్షుడు జవ్వాజి రామాంజులరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



RK అగ్ని న్యూస్ The Power Of Truth



# పోరాటయోధుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్



అగ్ని న్యూస్, మార్కాపురం:సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ పోరాట యోధుడు అని గౌడ సంఘ గౌరవ అధ్యక్షులు ఇల్లూరి రంగస్వామి గౌడ్ పేర్కొన్నారు.సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 314 వ వర్ధంతి  మార్కాపురం గౌడ సంఘం ఆధ్వర్యంలో పాపన్న గౌడ్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా గౌడ సంఘం నాయకులు మాట్లాడుతూ దక్షిణ భారతదేశంలో తొలి బహుజన వీరుడు, పెత్తందారులకి మొగల్ లకి వ్యతిరేకంగా ఎన్నో పోరాటాలు చేసి గోల్కొండ కోటను ఏలినటువంటి తొలి బహుజన రాజు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ అని కొనియాడారు. వీరత్వంలో చత్రపతి శివాజీ మహారాజ్ కి తీసిపోని పోరాటయోధుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ అని అన్నారు.ఈ సందర్భంగా మార్కాపురం గౌడ సంఘ అధ్యక్షులు గజ్జ రమణ గౌడ్  మాట్లాడుతూ మనమందరం కూడా సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ వారసులం అని చెప్పుకోవడానికి చాలా గర్వకారణంగా ఉందని ఒక సామాన్య కల్లుగీత కార్మిక కుటుంబంలో జన్మించి బహుజనులు రాజ్యాధికారం గురించి ఆలోచించడమే ఒక పాపమని అనుకునె ఆ రోజుల్లో నవాబుల తాబేదారులుగా మారిన అగ్రవర్ణాల దోపిడీ వ్యవస్థ పై తిరుగుబాటు చేసిన ధైర్యశాలి అని  జమిందార్ వ్యవస్థకు జాగీధార్ వ్యవస్థకి వ్యతిరేకంగా పోరాటాలు చేసి 12 మందితో మొదలైన బహుజన కులాల సైన్యం 12 వేలకు చేరింది బహుజన హక్కుల కోసం ఎన్నో పోరాటాలు చేసి మొఘల్ ల కోటలు స్వాధీనం చేసుకొని 27 సంవత్సరాలు రాజ్యాధికారం  చేసి చివరికి అగ్రవర్ణాల కుట్రలకు మొఘల్ ల చేతిలో బలి అయ్యాడు అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మార్కాపురం గౌడ సంఘ అధ్యక్షులు గజ్జ రమణ గౌడ్ , మార్కాపురం గౌడ సంఘ సలహాదారులు బత్తిన శ్రీనివాసరావు గౌడ్, మార్కాపురం గౌడ సంఘ సలహాదారులు కొమర వెంకటేశ్వర్లు గౌడ్, మార్కాపురం గౌడ సంఘ ఉపాధ్యక్షులు గూండ్ల వెంకటేశ్వర్లు గౌడ్, మార్కాపురం గౌడ సంఘ కార్యవర్గ సభ్యులు గజ్జ రంగారావు గౌడ్, మార్కాపురం గౌడ సంఘ గౌరవ అధ్యక్షులు కొమర వెంకట నరసింహారావు గౌడ్,  దొంత ఎల్లయ్య గౌడు,  దంతా రాఘవ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# వాలంటీర్ రాజీనామా



అగ్ని న్యూస్, యర్రగొండపాలెం:  మండలంలోని చెర్లో తండాకు చెందిన వాలంటీర్ ధంసాని వీరయ్య మంగళవారం రాజీనామా చేశారు. జగన్ సర్కారు అధికారం చేపట్టిన నాటినుండి జగనన్న ఆదేశాల మేరకు తాను బాధ్యతలు నిర్వహిస్తున్నానని కానీ ప్రస్తుతం ఎన్నికల నిబంధనల మేరకు ఆయనపై ఉన్న అభిమానాన్ని చాటుకొనడానికి తన వాలంటరీ పదవికి రాజీనామా చేస్తున్నట్లు పేర్కొన్నారు. ప్రభుత్వం కేవలం పేదలకు సేవ చేయడానికి వాలంటీర్ వ్యవస్థని ఏర్పాటు చేసిందని కానీ న్యాయబద్ధంగా విధులు నిర్వహిస్తుంటే  ప్రతిపక్ష పార్టీ తమపై నిత్యం విషం చిమ్ముతుందని అందుకే జగనన్న పై అభిమానంతో తనకు అడ్డుగా ఉన్న వాలంటీర్ పదవికి  రాజీనామా చేస్తున్నట్లు అని పేర్కొన్నారు తన రాజీనామా పత్రాన్ని ఈ ఓ ఆర్ డి ఈదుల రాజశేఖర్ రెడ్డి కి అందజేశారు..




Printed, Published & Owned by K.V.RAMANA RAO, APTEL 0548/01/1997 SV Printers - Markapur.(K.Rama Krishna- 9441533080/ 8309890844)